క్లుప్తంగా

సమస్యలు పరిష్కరించాలి

టేకులపల్లి: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రాజీవ్ యువ వికాసం ప్రభుత్వ పథకాలు మరియు గతంలో సర్వే జరిగి ఆగిపోయిన పోడుభూముల పట్టాల సమస్యలు పరిష్కరించాలని ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఈ సమస్యలపై ఇటీవల కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ఇందిరమ్మ కమిటీల ద్వారా సిఫారసు చేయబడిన లబ్ధిదారుల ఎంపిక జనాభా ప్రాతిపదికన అర్హులకు లబ్ధి చేకూరేలా మంజూరు చేయాలని కోరారు. రాజీవ్ యువ వికాసం పథకాన్ని వెంటనే అమలు చేయాలని పేర్కొన్నారు.

జడ్జిని కలిసిన బార్ అసోసియేషన్ సభ్యులు

కొత్తగూడెంటౌన్: కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్‌ను దమ్మపేట బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. గొంది మురళీమోహన్, లక్కినేని నరేంద్రబాబు, గోళ్ల భవాని కృష్ణయాదవ్, ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

అనాథాశ్రమానికి వితరణ

సింగరేణి(కొత్తగూడెం): యువసేన అసోసియేట్, యువసేన చిల్డ్రన్స్ హోమ్ అండ్ స్పెషల్ నీడ్స్ స్కూల్ ఆధ్వర్యంలో మైనింగ్ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్ వారి సౌజన్యంతో మంగళవారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.శాలేంరాజు చేతుల మీదుగా జీఎం కార్యాలయంలో అనాథాశ్రమానికి రూ.10 వేలు వితరణ చేశారు.

పెసా గ్రామసభలు

సింగరేణి (కొత్తగూడెం): రాఘవాపురం, సీతంపేట, గరీబ్‌పేట, సుజాతనగర్ రెవెన్యూ గ్రామాల్లో మంగళవారం సీతారామ ప్రాజెక్ట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జక్కంపూడి కార్తీక్ పెసా (పంచాయతీ ఎక్స్‌టెన్షన్ షెడ్యూల్డ్ ఏరియా) గ్రామసభలు నిర్వహించారు. సీతారామ ప్రాజెక్ట్ కాలువ నిర్మాణంలో భాగంగా ఈ నాలుగు గ్రామాల్లో కాలువల నిమిత్తం భూమిని సేకరించనున్నట్లు తెలిపారు. రాఘవాపురంలో 29, సీతంపేటలో 60.24, గరీబ్‌పేటలో 10.2, సుజాతనగర్‌లో 44.21, మొత్తం 144.25 ఎకరాల భూమిని ఏరియల్ సర్వే ద్వారా గుర్తించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు మధు, వేణుగోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలు.. అస్తవ్యస్తం

- విద్యుత్ సౌకర్య లేనివి కొన్ని, టీచర్, ఆయా పోస్టుల భర్తీ కానివి మరికొన్ని
- మండలంలో 52 కేంద్రాల్లో 19 టీచర్, 27 ఆయా పోస్టులు ఖాళీ


దంతలబోరు ఎస్సీ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రం

పాల్వంచరూరల్: అంగన్‌వాడీ కేంద్రాలు మండలంలో అస్తవ్యస్తంగా మారాయి. టీచర్, ఆయా పోస్టులు భర్తీ కాక కొన్ని విద్యుత్ సౌకర్యం లేక మరికొన్ని సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. దీంతో స్త్రీశిశు సంక్షేమశాఖ లక్ష్యం నెరవేరడం లేదు. టీచర్లు ఉన్నచోట ఆయాలు లేకపోవడంతో టీచర్లపైన పనిభారం పడుతోంది. నిత్యం వారు పోషణ ట్రాకర్లలో పిల్లల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చెయడం, చదువు చెప్పడం, వంటలు వంటలు వండి పిల్లలకు భోజనాలు వడ్డించడంతోపాటు అందరనీ చూసుకోవడం సమస్యగా మారింది. ఆయాలు ఉన్నచోట టీచర్ల పోస్టులు ఖాళీగా ఉండటంతో చిన్నారులకు చదువుల చెప్పేవారు కొన్ని కేంద్రాలు అలంకార ప్రాయంగా ఉన్నాయి.

చదువులకు చిన్నారులు దూరం...

ఏళ్ల తరబడి అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న టీచర్, ఆయా పోస్టులను భర్తీ చేయడం లేదు. ఎస్సీ కాలనీ, పాండురంగాపురం, సోములగూడెం, నాగారం, ఎర్రబోరు, సీతారంపురం తదితర కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం లేదు. చిన్నారులు ఆటపాటలకు దూరమతున్న పరిస్థితులు నెలకొన్నాయి.

మండలంలో లబ్ధిదారుల వివరాలు

చిన్నారులు	2,603	ఖాళీ పోస్టులు	
గర్భిణులు	323	టీచర్లు	19
బాలింతలు	260	ఆయాలు	27

టీచర్లు లేని కేంద్రాల్లో ఆయాలు, పిల్లలకు భోజనం వడ్డించి ఇంటింటికి పంపిస్తున్నారు. అయితే రోజు యాప్‌లో వివరాలు నమోదు చేయాల్సి ఉండగా ఆయాలకు అవగాహన లేక నిర్వహణ గాడి తప్పింది. ప్రాథమిక దశలో విద్యాబుద్ధులు నేర్చుకోవాల్సిన చిన్నారులు వాటికి దూరం అవుతున్నారు. పదేళ్లుగా అంగన్‌వాడీ టీచర్ పోస్టులు భర్తీ చేసే దిక్కు లేక అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువులు సాగడం లేదు.

గిరిజన అభ్యర్థులు లేక ఖాళీగా ఉన్న కేంద్రాలు..

ఏజెన్సీ ప్రాంతం కావడంతో అంగన్‌వాడీ టీచర్ పోస్టులను గిరిజన అభ్యర్థులతో భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించడంతో గిరిజన అభ్యర్థులు లేని కారణంగా టీచర్ పోస్టులు మండలంలో భర్తీ కావడం లేదని ఐసీడీఎస్ అధికారులు అంటున్నారు. ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇన్‌చార్జ్ టీచర్లను నియమించకపోడం వలన అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే విద్యార్థులు కేవలం పౌష్టిహారం మాత్రం తీసుకుంటున్నారు తప్ప, బోధన చేసే టీచర్ లేక చదువుకోలేక పోతున్నారు.

అంగన్‌వాడీ టీచర్‌ను నియమించాలి..



రెడ్డిగూడెం గ్రామంలోని రెండు అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్లు లేక విద్యార్థులు చదువుకోలేని పరిస్థితి ఉంది. టీచర్లను నియమించాలని గతంలో పలుమార్లు అందోళన చేశాం. ఇక్కడి టీచర్‌ను పాల్వంచ మండలం లక్ష్మీదేవిపల్లికి పంపారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలి.

– అనుగు లక్ష్మి, రెడ్డిగూడెం

పౌష్టికాహారానికే పరిమితం...



అంగన్‌వాడీలో టీచర్, ఆయా పోస్టులను ఖాళీగా ఉండడంతో విద్యార్థులు చదువులో వెనుకబడిపోతున్నారు. బాల్యదశలో విద్యాబుద్ధులు నేర్పించకపోతే భవిష్యత్‌లో చదువుపై ప్రభావం పడుతుంది. విద్యార్థులు పౌష్టికాహారానికి మాత్రమే పరిమితం అవుతున్నారు.

– బర్ల ముత్యం, దంతలబోరు ఎస్సీ కాలనీ

త్వరలో భర్తీ చేస్తాం..



మండలంలో ఏడు మినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఏడు టీచర్, ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గతంలో భర్తీ కోసం దరఖాస్తులు స్వీకరించారు. ఏజెన్సీ మండలంలో గిరిజన అభ్యర్థులు లేకపోవడంతో భర్తీ కావడం లేదు. ఖాళీగా ఉన్న కేంద్రాల్లో ఇన్‌చార్జ్‌లతో నడిపిస్తున్నామన్నారు. త్వరలో ఖాళీ పోస్టులను భర్తీ చేస్తారు.

– లక్ష్మీప్రసన్న, సీడీపీఓ

ఏఎన్‌సీ పరీక్షలు నిర్వహించండి..


మాట్లాడుతున్న జయలక్ష్మి

కొత్తగూడెంఅర్బన్: ప్రతీ గర్భిణీకి ఏఎన్‌సీ పరీక్షలు తప్పని సరిగా నిర్వహించాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ జయలక్ష్మి తెలిపారు. మంగళవారం డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో మెడికల్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. మాట్లాడుతూ... గర్భిణులకు అన్నిరకాల సేవలు అందిచాలని కోరారు. ప్రతీ కార్యక్రమాన్ని వారి పరిధిలో సమానముగా పంచుకోని విజయవంతం చేయాలని తెలిపారు. ప్రతి ఏఎన్‌సీ వీలైనంత తొందరగా నమోదు చేయాలని, హైరిస్క్ కేసులను గుర్తించలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో క్యాంపుల సంఖ్య నార్మల్, సిజేరియన్ తెలుసుకోవాలన్నారు. పుట్టిన ప్రతీ బిడ్డకు వ్యాధి నిరోధక టికాలు ఇప్పించాలని చెప్పారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ బాలాజీ, మధువరున్, చైతన్య పాల్గొన్నారు.

25 నుంచి ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర మహాసభలు

జూలూరుపాడు: 25, 26, 27వ తేదీల్లో ఖమ్మంలో జరగనున్న ఎస్ఎఫ్‌ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్‌ఐ జిల్లా కమిటీ సభ్యుడు పెరుమాళ్ల పవన్‌కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం జూలూరుపాడు హైస్కూల్‌లో విద్యార్థులతో కలిసి వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. మాట్లాడుతూ... విద్యా సమస్యలపై ఎస్ఎఫ్‌ఐ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. మహాసభలకు విద్యార్థులు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు.

నూతన బొగ్గు గనులు ఏర్పాటు చేయండి..


మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి సంస్థ పరిరక్షణ, నూతన బొగ్గు గనుల ఏర్పాటుకు కృషి చేయాలని, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ పేర్కొన్నారు. టీబీజీకేఎస్ దశలవారీ ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా నాయకులు మంగళవారం కొత్తగూడెం ఏరియా పరిధిలోని జీకే ఓసీ గని వద్ద నిరసన తెలిపారు. అనంతరం మేనేజర్ మురళీకి వినతిపత్రం అందజేశారు. మాట్లాడుతూ... కార్మిక సంక్షేమానికి చర్యలు చేపట్టాలని, సింగరేణిలో నూతన బొగ్గుబాయిలు ఏర్పాటు చేయాలని, సింగరేణి సంస్థ ఉనికికే ప్రమాదంగా మారిన బొగ్గు గనుల వేలంలో పాల్గొనవద్దని, సింగరేణి సంస్థలో మెడికల్ రిఫరల్ విధానాన్ని సులభతరం చేసి, కార్మికులకు అనువైన మెడికల్ విధానాన్ని అమలు చేయాలన్నారు. కూసన వీరభద్రయ్య, ఆంజనేయులు, రాజ్‌కుమార్, ఈశ్వర్, అశోక్, వెంకట్రావ్, రాజేష్, సాగర్, రమేష్, రాజేందర్, రాజేశ్వరరావు, వెంకటేశ్వర్లు, సురేష్, రామాచరి, కరీం, నాగరాజు, చారి, రఫీ, రెహమాన్, శ్రీనివాస్, హనుమంతు పాల్గొన్నారు.

కొర్రమీను చేపలతో అధిక లాభాలు


బ్రోచర్లు ఆవిష్కరిస్తున్న అధికారులు, ఐకేపీ సిబ్బంది

టేకులపల్లి: కొర్రమీను చేపల పెంపకం ద్వారా అధిక లాభాలు వస్తాయని టేకులపల్లి ఎంపీడీఓ జి.రవీంద్రరావు అన్నారు. ఈ మేరకు మంగళవారం టేకులపల్లి ఐకేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రైతుల అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆలోచనల మేరకు జిల్లాలో ఉన్న ప్రతీ రైతుని వ్యవసాయ మరియు వ్యవసాయ అనుబంధ రంగాలలో అధిక లాభాల వైపు తీసుకెళ్లాలనే సంకల్పంతో తలపెట్టిన కార్యక్రమాలలో మునగ సాగు, కొర్రమీను చేపల పెంపకం ప్రధానమైనవన్నారు. మండలంలోని రైతులు వ్యవసాయానికి అనుబంధంగా ఉన్న ఆక్వా కల్చర్‌లో భాగంగా కొర్రమీను చేపల పెంపకం చేపడితే అధిక లాభాలను గడించవచ్చన్నారు. టేకులపల్లి మండలం వ్యవసాయానికి అనుకూలమైన ప్రాంతమని నాలుగు కుంటల స్థలంలో సంవత్సరానికి ఖర్చులు పోను రూ.రెండు లక్షలకు పైగా ఆదాయం పొందవచ్చారు. మండలంలో ఇప్పటికే 64 మంది రైతులకు ఫారం పాండ్ నిర్మించడం కోసం ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు చేయడం జరిగిందని పనులన్నీ పూర్తి దశలో ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ డీపీఎం వెంకయ్య మాట్లాడుతూ... సాంకేతిపరంగా మరియు బ్యాంకులను అనుసంధానం చేయుటకు జిల్లా నుంచి అన్ని సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఉదయ్, సునీల్ కుమార్, నరేష్, సావిత్రి, శ్రీలత, నాగమణి పాల్గొన్నారు.

వక్ఫ్ చట్ట సవరణ బిల్లును రద్దు చేయాలి


సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీలు, ముస్లిం నాయకులు

పాల్వంచ: కేంద్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసి వక్ఫ్ చట్ట సవరణ బిల్లును తక్షణమే వెనక్కి తీసుకోవాలని, ముస్లింలు చేస్తున్న ఆందోళనలు పరిగణలోకి తీసుకోవాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక షాన్‌బాగ్ ఫంక్షన్ హాల్‌లో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన చట్ట సవరణ బిల్లు ముస్లిం సమాజ హక్కులను హరించే విధంగా ఉందన్నారు. ఈ బిల్లు తక్షణమే వెనక్కి తీసుకోవాలని, దానికి ముస్లింలు చేపట్టే ఆందోళనలకు మద్దతు ఉంటుందన్నారు. కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, కిలారు నాగేశ్వరరావు, మంతపురి రాజుగౌడ్, కాల్వ ప్రకాష్, ఎస్‌ఏ.జలీల్, కొత్వాల శ్రీనివాసరావు, ఎస్‌కే.రెహమాన్, ఎస్‌కే.ఖాజామియా, సయ్యద్ రషీద్, ఎండీ.ముర్తుజా, ఎండీ.మన్సూర్ అలీ, ఎస్‌కే.గౌస్ పాషా, ఎండీ.గౌసుద్దీన్, బరపటి వాసుదేవరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

25న గోదావరి జలాల సాధన సదస్సు


మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

సింగరేణి(కొత్తగూడెం): సీతారామ ప్రాజెక్ట్ ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న సాగు భూములకు గోదావరి జలాలు సాధించటానికి ఈనెల 25న కొత్తగూడెంలో జరగనున్న సదస్సును జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం కొత్తగూడెంలో జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. సీతారామ ప్రాజెక్ట్ కాలువ ప్రవహించే మండలాల్లో ఉన్న చెరువులకు అనుసంధానం చేసి జిల్లాలో ఉన్న సాగు భూములన్నింటికీ గోదావరి జలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

భూమి పరిరక్షణ మనందరి బాధ్యత



ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

పాల్వంచ: సమస్త జీవకోటి భారాన్ని మోసేది భూమి.. భూమి పరిరక్షణ మనందరి బాధ్యత అని కొమ్ముగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.మాధవరావు అన్నారు. మంగళవారం ధరిత్రీ దినోత్సవం సందర్భంగా పట్టణ పరిధిలోని కొమ్ముగూడెంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ... అభివృద్ధి పేరుతో భూమికి అనేక రకాలుగా విఘాతం కలిగిస్తున్నామన్నారు. మితిమీరిన సాంకేతికత, అధిక రసాయన ఎరువుల వినియోగం ప్రకృతికి చేటు చేస్తుందన్నారు. కాలుష్యం, చెట్లు నరికివేత, సహజ నిక్షేపాల వెలికితీత వంటి అంశాలు భూమిని కుంగదీస్తున్నట్లు చెప్పారు. దీనివల్ల ఆరోగ్య సమస్యలు, భూకంపాలు, సునామీలు విరుచుపడుతున్నాయన్నారు. పర్యావరణ సానుకూల ఉత్పత్తులను ఉపయోగించాలని, పంట పొలాల్లో రసాయన ఎరువుల వాడకం, ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, అరుణ, కామేశ్వరి, సత్య శ్రీదేవి, శారద, సుభద్ర, జరీనా భాను, మౌలాబీ, రాము, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

లెనిన్ స్ఫూర్తితో యువత ఉద్యమాల్లోకి రావాలి

న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మంగళవారం సీపీఐ(ఎంఎల్) ఆవిర్భావం, లెనిన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎర్ర జెండాలను ఎగురవేసి లెనిన్ చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. మాట్లాడుతూ.. భూమి, భుక్తి, పీడిత ప్రజల విముక్తి కోసం 1969లో సీపీఐ(ఎంఎల్) ఆవిర్భవించిందన్నారు. లెనిన్ స్ఫూర్తితో న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిర్మించిన ఉద్యమాల ద్వారా పేదలకు వందల ఎకరాలు పంచిపెట్టడంతోపాటు భూస్వాములు, పెట్టుబడిదారి వర్గాల నుంచి దోపిడీకి గురికాకుండా పేదలకు అండగా నిలిచిందని చెప్పారు. – సాక్షి నెట్‌వర్క్



ఇల్లెందు: మాట్లాడుతున్న గుమ్మడి నర్సయ్య, సింగరేణి(కొత్తగూడెం): మాట్లాడుతున్న నాగేశ్వరరావు


ఇల్లెందురూరల్: కొమరారంలో లెనిన్‌కు నివాళి


టేకులపల్లిలో న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో సీపీఐ(ఎంఎల్) ఆవిర్భావ వేడుకలు

ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులు

కృష్ణవేణి విద్యార్థులు విజయ దుందుభి..

కొత్తగూడెంఅర్బన్: కృష్ణవేణి విద్యార్థులు జూనియర్ ఇంటర్ ఎంపీసీ భువనకృతి, పవిత్ర 468, చందన 467, అనన్య 465, నబ్రీవ్ 465, ఆర్య 465, పరీష్ చౌదరి 465, అఖిల్ 465, లక్ష్మీసాయి వర్ధన్ 465 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో ఓ.హాసిని 994, ప్రిమాంబిక 993, సాయి సంజన 993, స్ఫూర్తి 993, బైపీసీలో జ్యోత్స్న 994 మార్కులు సాధించారు.

నలంద విద్యార్థుల విజయకేతనం..

కొత్తగూడెం శ్రీ నలంద జూనియర్ కాలేజీలో ప్రథమ ఇంటర్‌లో ఎంపీసీలో టి.ప్రవళిక 467, పవన్ శంకర్ 466, ఉత్కర్ష 466 సాధించారు.

ఎస్ఆర్ మహిళా కళాశాల ప్రభంజనం..

కొత్తగూడెం ఎస్ఆర్‌గర్ల్స్ కళాశాల సీనియర్ ఇంటర్ ఎంపీసీలో కోమల్, లిఖిత 990, నిఖిత 987, బైపీసీలో నేహా ఫెర్దోస్ 990, ముస్కాన్ 987 మార్కులు సాధించారు. ప్రథమ ఎంపీసీలో చరణ్య 465, ఫ్లోరెన్స్ రూత్ 464, అనూష, శాన్విత 463, శ్రీలేఖ 461, తన్మయి శ్రీ, భవ్యశ్రీ, శర్వాణి 460, ప్రథమ సంవత్సరంలో అస్మా ఫాతిమా 437, భార్గవి సింధు, ఆయేషా జబీన్ 436, అక్షిత 435, బాలవర్ష 432, అజీజ్ 430 మార్కులు సాధించారు.

కేజీబీవీల్లో ఉత్తమ ఫలితాలు..


సౌమ్య


శరణ్య

జిల్లాలోని కేజీబీవీల లోని విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 472 మందికి 356 మంది, ద్వితీయ సంవత్సరంలో 428 మందికి 367 మంది ఉత్తీర్ణ సాధించారు. ద్వితీయ సంవత్సరంలో సౌమ్య 986, శరణ్య 966 మార్కులు సాధించారు.

కేజీబీవీ విద్యార్థినుల ప్రతిభ..


టి.తేజశ్వని

జూలూరుపాడు: జూలూరుపాడు కేజీబీవీ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో లకావత్ సంధ్య బైపీసీలో 939 మార్కులతో మండల టాపర్ నిలిచింది. ఇంద్రవల్లి హరిణి 923, బానోత్ పల్లవి ఎంపీసీలో 877 మార్కులు సాధించారు. ఫస్ట్ ఇయర్‌లో పి.వందన బైపీసీలో 349 మార్కులు సాధించింది. సెకండ్ ఇయర్‌లో 30 మంది విద్యార్థినులకు 23 మంది పాసై 77 శాతం ఉత్తీర్ణత సాధించారు.

రాణించిన 'సాధన' విద్యార్థులు..

సాధన జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం తంగెళ్లపల్లి తేజశ్వని ఎంపీసీ 937/1000, వేమూరి కదలి బైపీసీ 922/1000 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్‌లో 109 మంది విద్యార్థులకు 62 మంది పాసై 62 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఫస్ట్ ఇయర్‌లో బానోత్ షర్మిల ఎంపీసీ 420/470 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. ఫస్ట్ ఇయర్‌లో 79 మంది పరీక్షలు రాయగా 48 మంది పాసై 60 శాతం ఉత్తీర్ణత సాధించారు.

సత్తాచాటిన గురుకుల విద్యార్థులు


ఆర్.సంతోష్


బి.సిద్ధు


జె.చరణ్


సాయిఅవినాష్

పాల్వంచరూరల్: కిన్నెరసాని సాంఘిక సంక్షేమ బాలుర ప్రతిభా జూనియర్ కళాశాల, లక్ష్మీదేవిపల్లిలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. కిన్నెరసాని డ్యామ్‌సైడ్ గిరిజన ప్రతిభా జూనియర్ కళాశాలలో ద్వితీయ ఇంటర్‌లో 94మంది పరీక్ష రాయగా 83మంది ఉత్తీర్ణులై 88.27 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ ఇంటర్‌లో 104 మంది పరీక్షలు 69 మంది ఉత్తీర్ణులై 66.34 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఆర్.సంతోష్ ఇంటర్ ద్వితీయ ఎంపీసీ 986, ఎం.సెవా బైపీసీ 974, బి.సిద్ధు 974, ప్రథమ సంవత్సరం జె.చరణ్ బైపీసీ 422, బి.సాయిఅవినాష్ ఎంపీసీ 450 మార్కులను సాధించారు.

సాటిలేని సాంఘిక సంక్షేమ గురుకులం...

సాంఘిక సంక్షేమ (సీఓఈ) గురుకుల కళాశాల నుంచి ద్వితీయ ఇంటర్‌లో 35మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 29 మంది ఉత్తుర్ణులయ్యారు. 80.72 ఉత్తీర్ణత శాతం సాధించింది. పి.రాజ్‌కుమార్ బైపీసీలో 969, లోకేష్ ఎంపీసీలో 957 మార్కులు సాధించారు. ఫస్ట్ ఇయర్‌లో మొత్తం 34 మంది పరీక్ష రాయగా.. 30 మంది ఉత్తీర్ణులు కాగా 88.23 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరంలో అఖిల్ బైపీసీలో 432, జె.శ్రీచరణ్ 459, బి.కార్తీక్ 458, బి.మహేశ్ 432, ఆర్.అశ్వంత్ 424 మార్కులు సాధించారు.

'కేఎల్ఆర్' విద్యార్థుల విజయబావుటా


టి.శ్వేత


ఎస్‌కె.తాజ్మ


ఎండీ.ఆఫియా

పాల్వంచ: ఒకేషనల్ సీనియర్ ఇంటర్‌లో సీ.కలర్రి 977, నీరజ 966, కె.కావ్య 959, బైపీసీలో బి.కావ్య 948, ప్రథమ సంవత్సరంలో పి.మల్లీశ్వరి 482, వి.అక్షయ 480, పి.మీనాక్షి 479, ఎండీ.రెహనా 477, ఎం.నవ్యశ్రీ 472, ఎం.నవ్యశ్రీ 472, నిహారిక 469, గాయత్రి 469, ఉమామహేశ్వరి 467, ఎంఎల్‌టీలో కె.పూజ 471 మార్కులు సాధించారు.

తిరుగులేని 'న్యూచైతన్య' విద్యార్థులు

ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో 464, బి.భాను జ్యోతి 452, రిషికా 448, గీతిక 435, మనోహర్ 431, రాకేష్ 428 మార్కులు సాధించారు. బైపీసీలో ఎస్‌కె.అస్మా 431, సీహెచ్.సృజన్ 407, బి.అను 393 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్‌లో కె.శ్రీహర్షిత 960, ఎస్.సాయి యశ్వంత్ 954, బి.కీర్తన 929, బి.దుర్గ 901 మార్కులు సాధించారు.

మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థుల జయభేరి

కొత్తగూడెం మైనార్టీ గురుకుల కళాశాల మొదటి సంవత్సరం ఎంపీసీలో ఎం.ఆఫీయా 466, అంజూమ్ కౌసర్ 463, ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో టి.శ్వేత 983, ఎస్‌కె.తాజ్మ 973, బి.ఇందు 923, ఎం.కావ్య 902, బైపీసీలో ఎస్.యామిని సుప్రియ 955, శ్రీజ 952, ఎస్‌కె.ముబీనా 948, ఎస్‌కే.అఫ్జియా 931, ఎస్‌కే.నాజియా 923 మార్కులు సాధించారు.

'సాహితీ' ప్రభంజనం


ఎస్‌కె హఫీజ్


శివానీ గుప్త


వరుణ్‌కుమార్


కె. శ్రీలక్ష్మి

ఇల్లెందు: సాహితీ జూనియర్ కళాశాలలో ఇంటర్‌లో ప్రభంజనం సృష్టించింది. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో యామనగండ్ల సమన్విత 992, శివానీ గుప్త 991, బైపీసీలో షేక్ సోహేలా 988, పులప్పాడి ఆయాన 985, సీఈసీ ఎస్‌డీ ఆసియా 952 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో సాదియా తన్వీర్ 465, బత్తిని కావ్యశ్రీ 461, పానీ గంగోత్రి 460, బైపీసీలో ఎంపీ షాహేస్త 429, మాహిన్ జబీన్ 427, ఎస్‌కె సమ 425, సీఈసీలో హర్షిత శర్మ 492, జి.విఘ్నేష్ 491 మార్కులు సాధించారు.

'శ్రీ చైతన్య' అగ్రగామి..

ఎంపీసీ ద్వితీయ సంవత్సరం బి.వరుణ్‌కుమార్ 990, ప్రథమ సంవత్సరం ఎంపీసీలో పి.బింధు 461 మార్కులు సాధించారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల విజయ విహారం ..

సీఈసీ ద్వితీయ సంవత్సరం కె. శ్రీలక్ష్మి 908, పి.వంశీ 653, సీఈసీ ప్రథమ సంవత్సరం ఎస్‌కే రఫీ 378, ఎండీ నజ్మా 276 మార్కెలు సాధించారు. ఇక ఒకేషనల్‌లో ఉమాప్రశాంతి 495, రమ 480, ద్వితీయ సంవత్సరంలో సౌజన్య 970, బషీరా ఫర్హాన్ 968 మార్కులు సాధించారు.

మైనార్టీ గురుకుల బాలుర కళాశాల మెరుపులు..

ఎంపీసీ ద్వితీయ సంవత్సరం ఎస్‌కె హఫీజ్ 972, హర్షద్ 943, బైపీసీలో ఎస్.ఉపేందర్ 831, ప్రథమ సంవత్సరం ఎంపీసీలో ఎస్.ప్రేమ్‌కుమార్ 438 మార్కులు సాధించారు.

టీడబ్ల్యూఆర్ కాలేజీలో ఉత్తమ ఫలితాలు..


జి.ప్రవీణ


డి.దివ్యాంతిక


టి.వెన్నెల

ఇల్లెందురూరల్: ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో మండలంలోని గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. సీనియర్ ఇంటర్‌లో 123 మంది విద్యార్థులకు గాను 92.68 శాతంతో 114 మంది ఉత్తీర్ణులయ్యారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో జి.ప్రవీణ 984, బైపీసీలో కె.నందిని 967, హెచ్ఈసీలో పి.రేఖ 943, సీఈసీలో దివ్యాంతిక 962 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో 150 మంది విద్యార్థులకు గాను 74 శాతం ఉత్తీర్ణతతో 111 మంది ఉత్తీర్ణులయ్యారు. ఎంపీసీలో జె.హాసిని 452, సీఈసీలో శివజ్యోతిక 479, హెచ్ఈసీలో టి.వెన్నెల 494 మార్కులు సాదించారు.

సత్తా చాటిన ప్రభుత్వ కాలేజీ విద్యార్థులు

టేకులపల్లి: టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ప్రథమ సంవత్సరం విద్యార్థులు 95 మంది పరీక్షలకు హాజరు కాగా 78 మంది ఉత్తీర్ణులై 82.1 శాతం, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 107 మంది పరీక్ష రాయగా 100 ఉత్తీర్ణులై 93.45 శాతంతో మెరుగైన ఫలితాలు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో బాణోతు గణేష్ 963, ఎల్.భానుప్రియ 908, జి.మౌనిక 901, బైపీసీలో ఎ.ఇందు 889, సీఈసీలో జి.వేణు 855, హెచ్‌సీసీలో ఎస్.పూజిత 681 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో బి.అఖిల్ నాయక్ 419, బి.సింధు 401, బైపీసీలో ఎ.సింధు 412, సీఈసీలో బి.వినయ్ కుమార్ 360, హెచ్ఈసీలో దీపిక 436 మార్కులు సాధించారు.


బి.సింధు


గణేష్


భానుప్రియ


జి.మౌనిక


ఏ.ఇందు


ఎన్.పూజిత


బి.అఖిల్

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.
జి. శ్రీనివాస్, ACM - 70754 60585 లక్ష్మయ్య, ACO - 8074270476
కొత్తగూడెం యాకూబ్ పాషా - 80083 21148 భద్రాచలం ఎన్. లక్ష్మయ్య - 80742 70476
పినపాక ఎన్. లక్ష్మయ్య - 80742 70476 ఇల్లందు బి. కిషన్ - 63052 41411
అశ్వారావుపేట ఎన్. దుర్గారాంప్రసాద్ -9000327175 టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083
సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24
మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండంత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600
ఎ. నాగేశ్వరరావు - 97054 44183
ఎన్. శేషయ్య - 99121 99148
కె. మధు - 97059 44416